# అలజడి

కోరుకొండ వెంకటేశ్వరరావు

ఈదురు గాలులు ఉధృతంగా వీస్తూ భయం గొల్పుతున్నాయి! తాళ లేని మోహంలా చెట్ల ఆకులు అల్లల్లాడుతున్నాయ్!మసక చీకట్లో ఏమరు పాటున చూస్తే ఒళ్ళు జలదరించేలా రావిచెట్టు.

ఆ చెట్టు కింద ఓ కుర్రాడు పన్నెండేళ్ళుంటాయతనికి....

అతడి చూపుల్లో కసి. జుగుప్స. ద్వేషం నిండి ఉన్నాయ్. ఆతడు కూర్చున్న తీరులో నిర్లక్ష్యంతో కూడిన నిర్లిప్తి ఉంది.

ఆతడి కళ్ళు అగ్ని గోళాల్లా మండుతున్నాయ్.

** ** ** **

## మేరేజ్-డే

"ఏమిటి ఈ రోజు ట్రీమ్‌గా తయారయ్యావ్. ఎనిథింగ్ స్పెషల్?"

భార్యవైపు చూస్తూ అడిగాడు అజయ్

"ఏం లేదు ఊరికినే" అంది శో ముక్తసరిగా

"లేకపోవడమేమిటి. ఏదో ఉంది చెప్పు" అంటూ ఆమె చేతిని పట్టుకున్నాతడను.

"ఈరోజు మన పెళ్ళి రోజు" అనేసి ఖాళీ కప్పు తీసుకుని కిచెన్ లోనికి వెళ్ళిపోయిందామె.

„క్లబ్ నుంచి త్వరగా వస్తాలే"

కేకేసి బయటకి వెళ్ళిపోయాడతను-

"డాడీ.... డాడీ!" అని పిలుస్తున్నా అరుణ్ మాటలసతను వినిపించుకోలేదు.

కొడుకుని సముదా ఇస్తూ లోపలికి తీసుకుపోయిందామె.

రాత్రి సుమారు రెండు కావస్తుండగా తిరిగి వచ్చాడతను.

అతను విడిచిన కోటు, టై హేంగర్స్‌కి తగిలించి పడుకోవడానికన్నట్టుగా వెనుదిరిగిన ఆమెను వెనుక మాటుగా కౌగిలించుకున్నాడతను.

వెంటనే ఏదో స్ఫురించినట్లుగా వదిలేసి "కమాన్, అన్‌డ్రెస్!" అరిచాడతను-

అలవాటయిన విస్కీ వాసన ఆమె మొహం మీద గుప్పుమంది.

"నన్నేమయినా చెయ్యండి, ఆ పని మాత్రం నావల్లకాదు" భయం భయంగా అందామె.

చిరుతలా ఆమెపై లంఘించాడతను.

ఆమె ప్రతిఘటించింది. లైట్ కట్టేయమని అతని కాళ్ళు పట్టుకుని ప్రాధేయపడింది

ఆమె బతిమాలుతున్నకొద్దీ అతను మరీ రెచ్చిపోయాడు. చివరికి బలప్రయోగం చేసి ఆమె చీరెను విప్పదీయగలిగాడు.

మరో అరగంట దాకా విలపిస్తూనే ఉందామె.

పైశాచికంగా తన కోర్కెను తీర్చుకొని కుర్చీలో వాలి పైప్ వెలిగించాడతను.

అక్కడక్కడ చిరిగిన చీరెను కప్పుకుని తన బెడ్ రూమ్‌లోకి పారిపోయిందామె.

చప్పుడి చెయ్యకుండా పక్క గదిలోంచి ఈ దృశ్యాన్ని రెండు కళ్ళు గమనిస్తున్నాయని ఆమెకు తెలియదు.

** ** ** **



## జానివాకర్-డే

"పర్వాలేదు. కాస్త తీసుకో" సముదా యిస్తున్నట్లుగా అన్నాడతను.

"నాకలవాటు లేదండీ. ప్లీజ్!" చేతులు జోడించిందామె.

"పెద్ద పతివ్రతలా ఫోజు కొట్టకు నాదగ్గర కొద్దిగా .... జస్ట్ వన్ పెగ్" గ్లాసు నామె నోటికి తాకించాడతను.

ఆమె తోసిన ఆ గ్లాసు కిందపడి పట్టీలు కొట్టింది.

"యూ బ్లడీ బిచ్. నీ కిలాక్కాదు" అంటూ ఆమెను బెడ్‌పై పరుండబెట్టి నోట్లో బలవంతంగా విస్కీ పోసాడు.

ఆమె ఉక్కిరి బిక్కిరయింది. భయవిహ్వలమై వణికింది.

తడబడుతూ టాయ్‌లెట్‌లోనికెళ్ళి వాంతి చేసుకుంది. పిచ్చి ఆనందంతో వెర్రిగా వికటాట్టహాసం చేసాడతను.

** ** ** **

## టార్చర్—డే

"నీ శరీరంలో బ్యూటీస్పాట్ ఏదో చెప్పనా?" అడిగాడతను.

చిగురుటాకులా కంపించిందామె.

"భయపడకు పిగలాడీ" పెదవులు కొరుక్కుంటూ ఆమె బ్రా హుక్స్ విప్పదీసి.

"హియర్ ఇట్ ఈజ్!" అంటూ ఆమె మొనలను తన వేళ్ళతో రాడించాడు.

ఆమె కళ్ళలో నిస్సహాయత....

"యూ మై రైట్? పళ్ళ బిగువున నవ్వుతూ అడిగాడతను.

శుష్కమైన ఓ నిర్జీవపు నవ్వు నవ్వేసిందామె.

ఎడం చేతిలో కాలుతున్న సిగరెట్ కొనను ఆమె మొనలపై ఉంచాడతను.

ఆమె కెవ్వు మంది.

"బ్యూటీ క్వీన్ సాంగు సింగు తోందే?" వెటకారంగా అని సున్నితమయిన ఆమె శరీరంపై చురకలు వేయసాగాడతను.

"ఏమండీ.... వద్దండీ.... ప్లీజ్...." అంటూ హృదయ విదారకంగా ఆర్తనాదాలు చేసిందామె.

పైశాచికంగా నవ్వుతూనే ఉన్నాడతను. కాసేపటి కామెకు స్పృహ తప్పింది

** ** ** **

## మ్యారీ—డే

"మీట్ మై ఫ్రెండ్ మధుబాల" అంటూ



### రామాయణ లాభం

టి.వి. రామాయణ్ వల్ల ఎక్కువ లాభం పొందింది. ఎవరో తెలుసా? సీతారాములుగా నటించిన దీపిక, అరుణ్ గోవిల్. షాపుల ఓపెనింగ్స్ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొని రాముడు 90 లక్షలు. అగరు బత్తీల మోడల్‌గా సీత మరి కొన్ని లక్షలు సంపాయించారు.

ఏ.

ఓ అమ్మాయిని ఆమెకు పరిచయం చేసాడతను.

అతనికి అతని సెక్రటరీకి డిన్నర్ ఎరేంజ్ చేసిందామె.

భోజనాలయాక లోపలి నుంచి లాక్ చేసాడతను,

"కమాన్ మధూ మై డార్లింగ్" అంటూ ఆ అమ్మాయిని గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

ఆ అకృత్యాన్ని చూడలేనట్లుగా కళ్ళు మూసుకుందామె.

"భర్త మగతనాన్ని చూడవే వయ్యారీ!" అంటూ సిగరెట్‌తో ఆమె బుగ్గపై చురక వేసాడతను.

కళ్ళు విప్పిందామె.

సెక్రటరీ వలువలన్నీ విప్పేసాడతను.

ఆ పిల్లతో విచ్చలవిడిగా రమించాడా రాత్రంతా.

అంతా రెప్ప వాల్చకుండా చూస్తూనే ఉందామె.

** ** ** **

## కాక్‌టెయిల్—డే

"డిసీజ్ జాన్సన్. హి ఈజ్ రాబర్ట్.... అండ్ షి ఈజ్ మై పెట్"

పరిచయాలయాక డీలక్స్ స్టఫ్ టేబుల్ పై ఎరేంజ్ చేసిందామె. కాసేపయాక,

"ఉడ్ యు బోద్ లైక్ టూ షేర్ హర్ సేమ్ టైం?"

అడిగాడతను.

"ఉయ్ డెఫనిట్ దట్ వే" నవ్వారు వాళ్ళిద్దరూ.

ఆమె నివ్వెరపోయింది.

"అతిథులను నీ అందంతో ఆనంద పరచు"

కర్కశంగా నవ్వాడతను.

ఆమె ఔననలేదు. కాదనలేదు. ఏదన్నా ఒకటేనని తెలిసి.

అందుకే కాక్‌టెయిల్ చేస్తూ మత్తు మందు కలిపింది.

ముగ్గురూ క్షణాల్లో స్పృహ కోల్పోయారు.

తన బెడ్ రూమ్‌లోకి వచ్చి కుప్పలా కూలి పోయిందామె,

** ** ** **

ఉక్రోషం. ఉద్రేకం గుండెల్లోకి ఎగ జిమ్మగా సర్రున లేచాడు అరుణ్.

ఏపిల్స్ కోసే పదునయిన కత్తిని చేతిలోకి తీసుకుని ఆ గదిలో ప్రవేశించాడు.

ఖస్.... ఖస్.... ఖస్ ...

అజయ్ కేకలనతడు పట్టించుకోలేదు.

ఎదురుగా పడున్న ఇద్దరికీ చెరో మూడు పోట్లు పొడిచి కత్తిని ఓ మూలగా విసిరేసాడు.

బాటిల్ ఓపెన్ చేసి చనిపోతోతున్న తండ్రి నోట్లో విస్కీ పోయసాగాడు.

"డ్రింక్ యూ బాస్టర్డ్ .... డ్రింక్ అన్‌టిల్ యూ డై"

బాటిల్లోని ద్రవాన్నంతా అతడి మొహంపై కుమ్మరించాడు.

** ** ** **

బోర్డ్‌స్టర్ స్కూల్లో చీకటి చిక్కగా పరచుకొని ఉంది!

ఏమరుపాటున చూస్తే ఒళ్ళు జలదరించేలా రావిచెట్టు?

ఆ చెట్టుకింద కూర్చుని ఉన్నాడు అరుణ్!

ఠంగ్.... ఠంగ్.... ఠంగ్....

స్కూల్లోని బెల్ మోగింది.

అన్నం కోసం బిల బిల మంటూ పరుగెత్తుతున్నారు పిల్లలంతా.

అరుణ్ మాత్రం అక్కడినుంచి కదలలేదు.

అతనికాకలిగా లేదు— కసిగా ఉంది!

ఎవరి మీదనో తనకే తెలియనంత కసి!